## సృజనాత్మకత వెలికితీతకే ఇన్నోవెట్ పోటీలు



ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు

వనపర్తి టౌన్, నవంబర్ 15: విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇన్నోవెట్ పోటీలు దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో 5 బ్రాంచ్‌ల్లో సృజన టెక్ ఫెస్ట్ ఇనిస్టిట్యూషనల్ లెవల్ కాంపిటీషన్ పోటీలు నిర్వహించారు. ఇందులో మెకానికల్ విభాగంలో 4, ఎలక్ట్రికల్ విభాగంలో 4, కంప్యూటర్ సైన్స్ విభాగంలో 3, ఎలక్ట్రానిక్, ఇన్‌స్ట్రుమెంట్ విభాగంలో 2, ఉమ్మడి సివిల్ విభాగంలో 3 ప్రదర్శనలు వచ్చాయన్నారు. అన్ని విభాగాల నుంచి ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఒక్కో అంశాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 15న ఉమ్మడి జిల్లాస్థాయిలో పోటీలు ఉంటాయని, మెకానికల్ విభాగం నుంచి కోస్గి, గద్వాలలో కంప్యూటర్ సైన్స్, మహబూబ్‌నగర్‌లో సివిల్ ఎలక్ట్రానిక్ ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో బ్రాంచ్ నుంచి పర్యవేక్షణలో కళాశాల స్థాయి పోటీలు నిర్వహించామని, అన్ని పరిశీలించాక ఉమ్మడి జిల్లా పోటీలకు ఎంపిక చేశామని తెలిపారు. ఈ పోటీల్లో వివిధ విభాగాల కన్వీనర్లు రమేశ్ కుమార్, రవీందర్, కృష్ణ, అరుణిమా, శ్రీరామ్, నిర్మల ఉన్నారు.

## అంతర్జాతీయ పోటీలకు జిల్లా క్రీడాకారులు

పెబ్బేరు, నవంబర్ 15: అంతర్జాతీయ టార్గెట్‌బాల్ పోటీలకు జిల్లాకు చెందిన ఐదుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. పెబ్బేరు మండలం కంచిరావుపల్లికి చెందిన సింధు, వీపనగండ్ల మండలం గోపల్‌దిన్నెకు చెందిన పూజ, పెబ్బేరుకు చెందిన వంశీ సీనియర్ విభాగంలో, పెబ్బేరు మండలం పాతపల్లికి చెందిన లోకేశ్, శ్రీరంగాపూర్‌నకి చెందిన గౌతం జూనియర్ విభాగంలో ఎంపికైనట్లు తెలంగాణ టార్గెట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వినోద్‌రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. అక్టోబర్‌లో మహారాష్ట్రలోని షిరిడీలో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చగా వీరు అంతర్జాతీయ స్థాయికి ఎంపికయ్యారని చెప్పారు. డిసెంబర్ 11నుంచి 17వరకు నేపాల్ రాజధాని ఖాట్మండ్‌లో నిర్వహించే అంతర్జాతీయ టార్గెట్‌బాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా మహనీయుల జయంతి



మహనీయులకు నివాళులర్పిస్తున్న టీజేఏసీ నాయకులు

వనపర్తి టౌన్, నవంబర్ 15: బడుగుల బాంధవుడు బాలకిష్టయ్య, ఆదివాసీల ఆశాజ్యోతి బిర్సాముండా జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదవారికి ఉచిత వైద్య సేవలు, వనపర్తి సర్పంచ్‌గా, మున్సిపల్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా బాలకిష్టయ్య సేవలందించారని గుర్తుచేశారు. అదేవిధంగా బీసీ వెల్ఫేర్ చైర్మన్‌గా, ఆర్టీసీ చైర్మన్‌గా అనేక పదవులు పొందారని గుర్తుచేశారు. ఆదివాసీ ప్రజల తొలి పోరాట స్ఫూర్తి ప్రదాత బిర్సాముండా అని సాయుధ పోరాటం ద్వారా బ్రిటీష్ వారిని తరిమివేయడానికి బీహార్‌లోని గిరిజన ప్రాంతాల్లో విప్లవ ఉద్యమాన్ని నిర్వహించి భూమి, భుక్తికోసం ఉద్యమించారని అన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు రాజారాంప్రకాశ్, గిరిరాజాచారి, గంధం నాగరాజు, పరమేశ్వరాచారి బాలేమియా, యేసేపు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## వనపర్తిలో బార్ సీజ్

వనపర్తి టౌన్, నవంబర్ 15: పట్టణంలోని శ్రీనివాస రెస్టారెంట్ అండ్ బార్‌ను సీజ్ చేసినట్లు ఎక్సైజ్‌శాఖ జిల్లా అధికారి ప్రభువినయ్ చెప్పారు. వనపర్తి పట్టణంలోని కొత్తకోట రోడ్డులో ఉన్న శ్రీనివాసరెస్టారెంట్ అండ్ బార్ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధలకు విరుద్ధంగా నడుపుతున్నందున సీజ్ చేసినట్లు తెలిపారు. నిబంధలకు విరుద్ధంగా ఎవరూ వ్యవహరించిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదిద్దాం..

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్
- వనపర్తిలో ముమ్మరంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

# అభివృద్ధికి అండగా నిలుద్దాం



వనపర్తి పట్టణంలోని 30వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి, నవంబర్ 15: నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన నిరంజన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి అభివృద్ధికి అండగా నిలుద్దామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి శ్రీధర్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారంలో ప్రజలను కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బుధవారం పట్టణంలోని 30వ వార్డులో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ లక్ష్మయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ఓటర్లకు అందజేస్తూ ప్రభుత్వ పథకాలు, మంత్రి నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలు ఊహించిన దానికంటే నియోజకవర్గంలో మంత్రి నిరంజన్‌రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళలకు అందుబాటులో గ్యాస్‌ధర తీసుకొని రానున్నదని, అలాగే మహిళలకు భాగ్యలక్ష్మి పథకం కింద ఆసరా కానున్నదన్నారు. ఆసరా పింఛన్లను ప్రతిఏటా పెంపుతో రూ.5వేలకు పెంచనుందన్నారు. వీటిన్నింటి పొందాలంటే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో వస్తున్న అనూహ్య స్పందనతో మళ్లీ మంత్రి గెలుపు కొనసాగనున్నదని, అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో మీడియా కన్వీనర్ నందిమళ్ల అశోక్, శ్యామ్, కోళ్ల వెంకటేశ్, గంధం పరంజ్యోతి, ఆవుల రమేశ్, లక్ష్మీనారాయణ, కంచెరవి, భాషానాయక్, పుట్టపాకుల మహేశ్, పాకనాటి కృష్ణ, జంపన్న, నాగన్న యాదవ్, నీల స్వామి, నందిమల్ల రమేశ్, సునీల్ వాల్మీకి, గౌస్, ఆరీఫ్, గంధం శాంతన్న, తిరుపతి యాదవ్, మునికుమార్, రవి, ఇమ్రాన్, అస్లాం, క్రాంతి గౌడ్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, తిరుపతి, రామకృష్ణనాయుడు, గులాం ఖాదర్, గణేశ్‌గౌడ్, కుమార్, ప్రమీల, ఈశ్వరమ్మ, పసుపుల చంద్రయ్య, ఎర్రశీను, నర్సింహ, శివ పాల్గొన్నారు.



వెంకటాంపల్లిలో డాక్టర్ ప్రత్యూషకు తిలకం దిద్ది స్వాగతం పలుకుతున్న మహిళలు

### బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

గోపాల్‌పేట, నవంబర్ 15: గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాల్లోని ఆయా గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరిస్తూ, మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. వనపర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదించి మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పొల్కెపహాడ్‌లో సర్పంచ్ వర్నె రజని, జెన్‌కో రిటైర్డ్ ఎస్ఈ మంద తిరుపతిరెడ్డి, రైతుబంధు మండలాధ్యక్షుడు అడ్డాకుల తిరుపతియాదవ్, గ్రామాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోదండం, ఎస్సీసెల్ అధ్యక్షుడు రవి, సోషల్ మీడియా కన్వీనర్ శివకుమార్, బుద్ధారంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్, ఉపసర్పంచ్ నాగరాజు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

పెబ్బేరు, నవంబర్ 15: మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం ముందంజలో ఉన్నది. అన్ని గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు ప్రతిరోజూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల మ్యానిఫెస్టోలను ప్రతిఒక్కరికీ పంపిణీ చేస్తున్నారు. కారుగుర్తుకు ఓటేయాలని కోరుతున్నారు.

### నాగవరంలో బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

వనపర్తి, నవంబర్ 15: పట్టణ కేంద్రంలోని నాగవరంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని బుధవారం పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగవరం వార్డు అభివృద్ధికి మంత్రి నిరంజన్‌రెడ్డి ఎంతోగాను సహకరించారని తెలిపారు. పట్టణాన్ని అభివృద్ధి దిశగా పరుగెత్తిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డికి మరోసారి నాగవరం నుంచి భారీ మెజార్టీని అందిస్తామన్నారు. కార్యక్రమంలో నాగవరం వార్డు అధ్యక్షుడు పెద్దముక్కుల రవినాయుడు, బీఆర్ఎస్ నాయకులు రాములు, సుధాకర్, చిన్నారెడ్డి, మన్యం, జయరాం, కేశవులు, శంకర్, సత్యం, వెంకటేశ్, అద్వానీ, రవి, బుచి, కృష్ణ, నాగరాజు, శ్రీను, బద్రి తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలి

- మంత్రి నిరంజన్‌రెడ్డి కూతురు డాక్టర్ ప్రత్యూష

ఖిల్లాఘణపురం, నవంబర్ 15: పేదల ప్రభుత్వానికి మరోసారి అవకాశం కల్పించాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కూతురు డాక్టర్ ప్రత్యూష పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వెంకట్రాంపల్లిలో నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ఆమెకు గ్రామంలోని మహిళలు కుంకుమ తిలకం దిద్ది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్ర పాలనలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని చూసి తెలంగాణ ఏర్పాటుతోనే ప్రజల కష్టాలు తొలగిపోతాయని నమ్మి ఉద్యమనాయకుడు సీఎం కేసీఆర్ వెంట అడుగులు వేసి ఉమ్మడి జిల్లాలో తొలి జెండాను ఎత్తుకున్న నాయకుడు మంత్రి నిరంజన్‌రెడ్డి అని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాక సీఎం కేసీఆర్ ఆయనను గుర్తించి మంత్రి పదవీ అప్పజెప్పగా.. నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నాడని, నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి అభివృద్ధి చెందుతున్న జిల్లాల సరసన నిలిపారని గుర్తుచేశారు. రూ.27.50లక్షలతో ఖిల్లాఘణపురం నుంచి వెంకట్రాంపల్లి వరకు బీటీరోడ్డు, వెంకట్రాంపల్లి నుంచి కమాలుద్దీన్‌పూర్ రూ.39లక్షలతో బీటీరోడ్డు రెన్యూవల్, ఎస్సీ, యాదవ, సగర కమ్యూనిటీ భవనాలతోపాటు యూత్ భవనాన్ని నిర్మించారని చెప్పారు. రూ.43.60లక్షలతో 11సీసీ రోడ్ల నిర్మాణం, 275 నల్లా కనెక్షన్లతో మంచినీటిని అందిస్తున్నామన్నారు. అభివృద్ధి చేసిన మంత్రిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అరుణాసుధాకర్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు అంజిరెడ్డి, ఎంపీటీసీ లావణ్య, పురుషోత్తం, ఎంపీపీ కృష్ణనాయక్, జెడ్పీటీసీ సామ్యానాయక్, రాష్ట్ర ఆయిల్ ఫాం డైరెక్టర్ లక్ష్మారెడ్డి, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



వెంకట్రాంపల్లిలో కారుగుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న డాక్టర్ ప్రత్యూష



పొల్కెపహాడ్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బుద్ధారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నాగవరంలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నాయకులు



శాఖాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు